విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం శ్రీ సత్యసాయి 5
బుధవారం 05- 02 - 2025

# అభివృద్ధి నిరోధకులు.. ప్రకాష్ రెడ్డి సోదరులు

- రోడ్డు లేక స్కూల్ పిల్లలు ఇబ్బంది పడుతున్నా పట్టించుకోలేదు
- చాపట్ల రోడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- మూడు నెలల్లోనే రోడ్డు వేసి ప్రజల ఇబ్బందులు తీర్చామన్న సునీత



రాప్తాడు, ఫిబ్రవరి 4 (అనంతప్రభ)
నిర్మాణంలో ఉన్న రోడ్డు నిలిపివేసి.. చిన్నపిల్లలు, రైతులు ఇబ్బంది పడుతున్నా పట్టించుకోని నాయకులు తోపుదుర్తి సోదరులు అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మండలం మరూరు గ్రామ జాతీయ రహదారి నుంచి చాపట్ల వరకు నూతనంగా నిర్మించిన 2.80కిలోమీటర్ల తారు రోడ్డును ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రారంభించారు. గ్రామానికి వచ్చిన సునీతకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. పూలవర్షం కురిపిస్తూ ఆమెకు ఆహ్వానం పలికారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గ్రామంలో గత కొన్ని ఏళ్లుగా రోడ్డు లేక స్కూల్ కు వెళ్లే విద్యార్థులు, వ్యవసాయానికి వెళ్లే రైతులు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. 2018లో తాను మంత్రిగా ఉన్న సమయంలో 2. 80కిలోమీటర్ల తారు రోడ్డుతో పాటు నాలుగు కల్వర్టులు నిర్మించేందుకు 1కోటి 60లక్షలు మంజూరు చేశామన్నారు. 2019లో పని మొదలు పెట్టి.. మెటల్ రోడ్డు పూర్తి చేశామన్నారు. ఇక మిగిలిన పని చేసే సమయంలో వైసీపీ అధికారం లోకి రావడం.. ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యే కావడం జరిగిందన్నారు. అయితే పెండింగ్ లో ఉన్న పని పూర్తి చేయాల్సింది పోయి.. రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకున్నారన్నారు. మళ్లీ ఇక్కడ విద్యార్థులు, రైతులకు ఇబ్బందులు మొదలయ్యాన్నారు. ఎన్నికల ముందు తాను వచ్చినప్పుడు ఈ సమస్య నా దృష్టికి వచ్చిందన్నారు. అందుకే అధికారంలోకి రాగానే నిధులు విడుదల చేయించి.. మూడు నెలల్లోనే మొదలుపెట్టి పని పూర్తి చేశామన్నారు. ఈ రోజు గ్రామస్థుల ఆనందం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. 2019ఎన్నికల్లో ప్రకాష్ రెడ్డిని గెలిపిస్తే.. వారు అభివృద్ధి చేయకపోగా.. ప్రజల్ని ఇబ్బందులు పెట్టారన్నారు. అందుకే గత ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెప్పారన్నారు. నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న రోడ్లు త్వరలోనే పూర్తి చేస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు...

## ప్రశ్నిస్తే అర్చకులపై కేసులా???



అనంతపురం, ఫిబ్రవరి 4 (అనంతప్రభ)
ఉమ్మడి అనంతపురం జిల్లాలో అర్చకుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉమ్మడి అనంతపురం జిల్లా అర్చక సమాఖ్య ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా కేంద్రంలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయం యొక్క జనవరి 22న ధర్నా నిర్వహించడం జరిగింది. అర్చకుల సమస్యల పరిష్కరించాలని అర్చకులు దేవాదాయ శాఖ కమిషనర్ను కోరితే, మీకు న్యాయం చేస్తానని కార్యాలయనికి రమ్మని అర్చకులు మధ్య వివాదం రాజేసి కార్యాలయంలోని ఉద్యోగులందరినీ అర్చకులేయ కార్యాలయానికి వచ్చి ఉద్యోగులను బెదిరించాలని చెప్పమని అనంతపూర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో అర్చకులపై కేసులు మనవించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. దీనికి స్పందించిన ఉమ్మడి అనంతపురం జిల్లా అర్చక సమాఖ్య అధ్యక్షులు వైపిఆంజనేయులు అర్చకులు ప్రశ్నిస్తే అర్చకులు పైన కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం అని మండిపడ్డారు. విడతనకల్ మండలం పాల్తూరు ఉండే బండ వీరభద్ర స్వామి ఆలయ అర్చకులను దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయంకి రమ్మని న్యాయం చేస్తానని చెప్పి వారి మధ్య విభాగం రాజేసి వారిపైనే కేసులు పెట్టడం ఎంతవరకు న్యాయమన్నారు.
ఉమ్మడి అనంతపురం జిల్లా అర్చక సంఘం దేవాదాయ కమిషనర్ పై అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో విచారణ ఉండాల్సి ఉంది. అయితే కొన్ని అనివార్య కారణాలవల్ల విచారణ రద్దు కావడంతో. మరొక వారం రోజుల్లో కలెక్టర్ కార్యాలయంలోని డిప్యూటీ కలెక్టర్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.
అలాగే దేవాదాయ శాఖ కమిషనర్ అనంతపురం జిల్లాలో చార్జ తీసుకున్నప్పటినుంచి ఇప్పటివరకు అనేక విధాలుగా మార్చకులను వేధించడం జరుగుతుందని, ఈ విషయాన్ని కూడా ఆశ దేవాదాయ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి ఆయన పైన చర్యలు తీసుకునే విధంగా తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా అర్చక సమాఖ్య సభ్యులు శ్రీనివాసులు, తిరుపతయ్య, వీరాంజనేయులు, హనుమంత రాయుడు, చేతన్, ఉదయ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ నివారణ స్క్రీనింగ్ తోనే సాధ్యం
### డాక్టర్ ఈ బి దేవి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి




అనంతపురం, ఫిబ్రవరి 4 (అనంతప్రభ)
ప్రస్తుత ప్రజలను పీడిస్తున్న క్యాన్సర్ వ్యాధి నివారణ కేవలం స్క్రీనింగ్ తోనే సాధ్యమవుతుందని డి యం హెఛ్ ఓ డాక్టర్ బి దేవి తెలిపారు. ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినం సందర్భంగా మంగళవారం ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అనంతపురంలో మేమున్నామని మీకేం కాదని అను నినాదంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.
కార్యాలయం నుండి తెలుగు తల్లి విగ్రహం వరకు ర్యాలీనీ కొనసాగించారు.
ఈ సందర్భంగా డి ఎం అండ్ హెచ్ ఓ మాట్లాడుతూ క్యాన్సర్లు వివిధ మార్గాల ద్వారా వ్యాపిస్తాయన్నారు. ప్రధానంగా రొమ్ము కాన్సర్, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ మరియు నోటి క్యాన్సర్లు అత్యధికంగా వ్యాపిస్తాయన్నారు. వీటిని ప్రాథమిక దశలో గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకుంటే నయమవుతాయన్నారు. ప్రభుత్వం కూడా ప్రతి ఒక్కరికి స్క్రీనింగ్ పరీక్షలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. వైద్య సిబ్బంది ఇంటింటికి వచ్చి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఉచితంగా చేస్తున్నారన్నారు. అసంక్రమిత వ్యాధుల నోడల్ ఆఫీసర్
డాక్టర్ జి. నారాయణస్వామి మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడిన పౌరులందరూ తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకోని తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు
ప్రతి ఒక్కరు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని తెలియజేశారు, పొగాకు ఉత్పత్తుల, సిగరేటు, బీడీ గుట్కా కైని, జర్దా వంటి వాడకం వలన నోటి క్యాన్సర్ కు గురి కావద్దని తెలియజేశారు .
ఈ కార్యక్రమంలో డి ఐ ఓ ,డా యుగంధర్, ఫ్లోరోసిస్ ఆంజనేయులు , మరియు జిల్లా పొగాకు నియంత్రణ సామాజిక కార్యకర్త బి. శ్రీరాములు, ప్రేమ్, కిషోర్, మౌనిక, శశికల,మెడికల్ ఆఫీసర్స్, మరియు స్వస్తి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మరియు కొలంబియా కన్సార్టియం ఆన్ హెల్త్ కేర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అధిక డబ్బులు వసూలు చేస్తున్న తాడపత్రి ఆర్టీసీ పార్సిల్ సర్వీస్ సిబ్బంది




తాడిపత్రి , ఫిబ్రవరి 4 (అనంతప్రభ)
తాడిపత్రి పట్టణ ఏపీఎస్ ఆర్టీసీ బస్ స్టేషన్ లో ఉన్న ఏపీఎస్ ఆర్టీసీ పార్సిల్ సర్వీస్ సిబ్బంది చేతివాటాన్ని చూపిస్తున్నారు. కొరియర్ సర్వీస్ చార్జీలతోపాటు రసీదులు (బిల్లులు) లేకుండా అనధికారికముగా డ్రైవర్ మామూలు కూడా వసూలు చేస్తున్నారు.
కొరియర్ పార్సిల్ చేయడానికి వచ్చిన ప్రజల నుండి పార్సిల్ సర్వీస్ చార్జీల కంటే అధిక డబ్బులు వసూలు చేస్తూ ఉన్నారు.. మీరు ఇచ్చిన రసీదుల కంటే అధికంగా డబ్బులు ఎందుకు వసూలు చేస్తున్నారని సదరు బాధితుడు ఆర్టీసీ కొరియర్ సర్వీస్ సిబ్బందిని అడగగా... డ్రైవర్ కు ఇచ్చే డబ్బులకు రసీదులు ఇవ్వము మీరు డ్రైవర్ కు మామూలు కచ్చితంగా ఇవ్వాల్సిందేనని ఆర్టీసీ పార్సెల్ సర్వీసు సిబ్బంది బుకాయించడం కొసమెరుపు...
బిల్లులు లేకుండా అనధికారికంగా అధిక డబ్బులు
డ్రైవర్లకు ఎందుకు ఇవ్వాలనే విషయాన్ని కార్గో ఇన్చార్జ్ శ్రీనివాసులను కలిసి ఫిర్యాదు చేసిన బాధితుడు. ఈ సమస్యను డిపో మేనేజర్ దృష్టికి తీసుకు వెళ్తామని తాడపత్రి ఏపీఎస్ ఆర్టీసీ పార్సిల్ సర్వీస్ ఇంచార్జ్ శ్రీనివాసులు తెలిపారు
తాడిపత్రి ఆర్టీసీ డిపో మేనేజర్ పార్సిల్ సర్వీస్ చార్జీల కంటే అధికముగా వసూలు చేస్తున్న ఏపీఎస్ ఆర్టీసీ కొరియర్ సర్వీస్ సిబ్బందిని విచారించి కఠిన చర్యలు తీసుకుంటారని (పార్సిల్ సర్వీస్) కార్గో ఇన్చార్జ్ శ్రీనివాసులు తెలిపారు

## సీజనల్ వ్యాధుల పైన సర్పంచులకు మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక సమావేశం



ఉరవకొండ, ఫిబ్రవరి 4 (అనంతప్రభ)
వజ్రకరూరు మండల అధ్యక్షురాలు శ్రీమతి రమాకాంత్ నాయక్ గారి అధ్యక్షతన మండలాధ్యక్షురాలు గారి కార్యాలయంలో ఉరవకొండ మలేరియా డివిజనల్ సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరాంరెడ్డి సీజనల్ వ్యాధుల పైన మండలంలోని గ్రామపంచాయతీ సర్పంచులకు మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక సమావేశం నిర్వహించడం అయినది వజ్రకరూరు మండలంలో కాలానుగుణ వ్యాధులు సంభవించకుండా సకాలంలో దోమల నివారణకై పారిశుద్ధ్య పర్యవేక్షణలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యదర్శులు సత్వర చర్యలు తీసుకోవడానికి కావాల్సిన క్రిమిసంహారక మందులను తాను అందజేస్తానని వైద్య ఆరోగ్య సిబ్బంది సహాయ సహకారాలతో గ్రామాలలో మమేకమై పారిశుద్ధ్య పర్యవేక్షణతో పాటు ఇంటింటికి ఫీవర్ సర్వే చేయించాలని సచివాలయ సిబ్బందితో సహా కోదండరామిరెడ్డి సమావేశంలో విజ్ఞప్తి చేశారు వజ్రకరూరు ఎంపీడీవో బీవీ రవిప్రసాద్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు గ్రామాలలో జరుగుతున్న విషయాలను గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామ పంచాయతీ సర్పంచుల సహాయ సహకారాలతో నిత్యము కలుస్తూ ప్రతిరోజు పారిశుధ్య సమస్యల పైన చర్చించుకుని అవసరమైతే ఫోన్లో తమను సంప్రదించాలన్నారు ఈ సమావేశంలో పాల్గొన్న చాబాల గ్రామ సర్పంచ్ జగదీష్ పలు సూచనలను మరియు కాలానుకునే వ్యాధులకు నియంత్రించడానికి కావాల్సిన మెటీరియల్ను గూర్చి సమావేశంలో అడిగారు

## పాఠశాలల్లో టీచ్ టూల్ కార్యక్రమన్ని పరిశీలించిన జిల్లా కోఆర్డినేటర్




కూడేరు, ఫిబ్రవరి 4 (అనంతప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ఎస్టీ కాలనీ ప్రాథమిక పాఠశాల నందు టీచ్ టూల్ కార్యక్రమాన్ని జిల్లా కోఆర్డినేటర్ రాజ్ కుమార్ పరిశీలన చేశారు. మొదటగా ఆయన మండలంలోని ఎస్టీ కాలనీ ప్రాథమిక పాఠశాలను సందర్శించి నాలుగవ తరగతి తెలుగు బోధన ఎలా జరుగుతుంది అని దాదాపు 40 నిమిషాల పాటు ఓపికగా పరిశీలన చేశారు. ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బడులలో జరుగుతున్నదని అన్నారు. ఇందులో తరగతిలో ఉపాధ్యాయుడు బోధించే అంశాలను నమోదు చేయడం ద్వారా విద్యార్థులకు ఏ స్థాయిలో పాఠ్యాంశాలను గుర్తు చేసుకుంటారు, మరియు తరగతిగదిలో ఉపాధ్యాయుడు ఎటువంటి పొరపాట్లు తావులేకుండా సరైన బోధన పరికరాలను ఉపయోగించి పాఠ్యాంశాలను వివరించడం ద్వారా విద్యార్థులకు సులభతరంగా అర్థమవుతుందని అన్నారు. తరగతి గదిలో జరిగే బోధన ప్రక్రియ ఎప్పటికప్పుడు అసెస్ చేయడం ద్వారా భవిష్యత్తులో జరిగే ఉపాధ్యాయుల శిక్షణ మరియు పాఠ్యాంశ నిర్మాణాలకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు .అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఎనిమిదవ తరగతిలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు దాదులురయ్య చేసిన పాఠ్యాంశ బోధనను పరిశీలించారు, వారికి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు శివయ్య చారి, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లు ఆదిలక్ష్మీ, వెంకట రమణ పాల్గొన్నారు

## బ్యాక్‌లాగ్ పోస్టుల్లో అర్హులకు అన్యాయం



అనంతపురం, ఫిబ్రవరి 4 (అనంతప్రభ)
బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీలో అర్హులకు అన్యాయం జరిగిందని, సమగ్ర విచారణ జరిపించి న్యాయం చేయాలని కలెక్టర్ వి.వినోద్‌కుమార్‌కు దివ్యాంగులు విన్నవించారు. సోమవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూభవన్‌లో 'ప్రజాసమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమం నిర్వహించారు. రెవెన్యూభవన్ కింద ఉన్న దివ్యాంగుల వద్దకు కలెక్టర్ స్వయంగా వచ్చి అర్జీలు స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న మాట్లాడుతూ బ్యాక్‌లాగ్ పోస్టుల్లో కొందరు నకిలీ ధ్రువపత్రాలు సమర్పించినట్లు అధికారుల విచారణలో వెల్లడైందని, ఇందుకు కారకులైన వారిపై ఇప్పటికీ చర్యలు తీసుకోలేదని చెప్పారు. కాగా, 'పరిష్కార వేదిక'లో కలెక్టర్‌తో పాటు అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డీఆర్ఓ ఎ.మలోల, డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, తిప్పేనాయక్, శిరీష, జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ అర్జీలు స్వీకరించారు. వివిధ సమస్యలపై 418 వినతులు అందాయి. కార్యక్రమం అనంతరం అర్జీల పరిష్కారంపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ప్రతి అర్జీకి నాణ్యమైన పరిష్కారం చూపించాలని ఆదేశించారు.

AP 4PG 04 02 2025 WEDNESDAY qxp_Layout 1 04-02-2025 10:41 PM Page 2



# రాయదుర్గంలో బీఎస్పీ పార్టీ అభివృద్ధి దిశగా ముందుకెళ్తోంది

## రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగ

రాయదుర్గం, ఫిబ్రవరి 4 (అనంతప్రభ)

రాష్ట్రంలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ సత్తా చాటుతుందని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు ఆశాభావం వ్యక్తం చేశారు. పట్టణంలోని ఎన్జీవో హెూం లో మంగళవారం పార్టీ నాయకుల కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చందనూరు నాగరాజు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు, అవినీతి అక్రమాలను వెలికితీస్తూ రాజ్యాంగబద్ధంగా, రాజ్యాధికారం కోసం తమ పార్టీ పనిచేస్తుందన్నారు. పార్టీ బలోపేతం కోసం పార్టీ నాయకులు,కార్యకర్తలు బాధ్యతతో లక్ష్యసాధన కోసం పనిచేయాలన్నారు. నియోజకవర్గంలో కమిటీలు, సెక్టార్ కమిటీలు, బూత్ కమిటీలను నియమించి, నాయకులు బాధ్యతగా పనిచేసే సామర్థ్యాన్ని పెంపొందించేందుకు తగు కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పట్ల పోరాటాలు చేయడంతో నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండియువకులు, మహిళల 70 మంది పార్టీ తీర్థం పుచ్చుకున్నట్లు ఆయన తెలిపారు.నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాల వెంట ఉండే



ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ అన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన మండలం అధ్యక్షులు కన్వీనర్లు కార్యదర్శులు, కార్యకర్తలు రాష్ట్ర కార్యదర్శి సింధనూరు నాగరాజుకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాలూకా కన్వీనర్కృష్ణ, జిల్లా ట్రెజరవులిగప్ప రాయదుర్గం నియోజక వర్గ అధ్యక్షులు జయచంద్ర, ప్రకాష్, రాయదుర్గం పట్టణ అధ్యక్షులు బసవరాజు, నాయకులు పకీరప్ప, పల్లెపల్లి తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వేల గొంతులు లక్షల డప్పులు విజయవంతనికై తరలి రండి

## డా. సామ్రాట్ మధు మాదిగ

మడకశిర, ఫిబ్రవరి 4 (అనంతప్రభ)

మడకశిర నవయుగ అంబేద్కర్, మహాజనుల వైతాళికులు మహా జననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మే-రకు. ఫిబ్రవరి 7 న, హైదరాబాద్, ఎల్బి స్టేడియం దగ్గర ఉన్న బాబు జగజీవన్ రామ్ విగ్రహం నుంచి నెక్ లెస్ రోడ్డు లోని అంబేద్కర్ గారి పెద్ద విగ్రహం వరకు జరగనున్న ర్యాలీ లక్షల డప్పులు వేల గొంతులు కి మాదిగల సాంస్కృతిక డప్పులు భారీ ప్రదర్శన ర్యాలీ విజయవం తానికై శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర నియోజకవర్గం లో అంబేద్కర్ విగ్రహం ముందు డప్పుల దండోరావేసి ఇంటికి వక్కరు ఊరికి రెండు వాహనాలతో వేలాది మంది తరలి రావాలని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా డా. సామ్రాట్ కే. బి. మధు మాదిగ పాల్గొని పిలుపు నిచ్చారు

ఈ కార్యక్రమంలో యం.యస్.పి జిల్లా గౌరవాధ్యక్షులు యన్. ఆర్. నరసింహులు

మడకశిర నియోజకవర్గం అధ్యక్షులు ఏ. గంగాధర్, మండల



అధ్యక్షులు ముత్యాలు ఎంఇ ఎఫ్ తాలూకా అధ్యక్షులు రోళ్ల మంజునాథ్ డప్పు కళాకారులు ముద్దప్ప, ముద్దరంగప్ప,ఆదర్శ్, చౌడప్ప, మూర్తి, రంగనాథ్, మహేంద్ర, మహిళా నాయకులు కదిరమ్మ, పూజకుమారి,సుమామంజు నాథమ్మ లక్షమమ్మా, అంజక్క, గంగాదేవి, సరోజమ్మ, పట్టణ నాయకులు మారుతీ, గంగాధర్, విజయ్, బాబీ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# కడుపు నొప్పి అంటూ ప్రాణాలు కాపాడిన

## వంశీ హాస్పిటల్. డాక్టర్. విజయపాల్ రెడ్డి.

అనంతపురం, ఫిబ్రవరి 4 (అనంతప్రభ)

అనంతపురం రాయదుర్గం తాలూకా కణేకల్ గ్రామానికి చెందిన నగేష్ అనే 28 సంత్సరాల కనేకల్ (గ్రామం, మండలం) యువకుడు విపరీతమైన, బరించలేని కడుపు నొప్పి ఉండడంతో, వాంతులు, ఊపిరి తీసుకోవడానికి చాలా ఇబ్బంది, జ్వరం, యదలో నొప్పితో హుటాహుటిన అనంతపూర్ లోని అరవింద్ నగర్ 1స్ట్ క్రాస్ లో ఉన్న వంశీ హాస్పిటల్ కి రావడం జరిగింది. అక్కడ అరవింద్ నగర్ మొదటి క్రాస్ లో వంశీ హాస్పిటల్ లో (ఎమర్జెన్సి %ఙ% ఐసియు స్పెషలిస్ట్) డాక్టర్.యం.విజయ్ పాల్ రెడ్డి అక్కడ ఐసియు లో అడ్మిట్ అయిన పేషంట్ కి ఆక్సిజన్ పెట్టి వైద్యం అందించడం జరిగింది. చాలా క్రిటికల్ కండిషన్ లో పేషంట్ ఉన్నాడు అని పేషంట్ వాళ్లకు చెప్పడం జరిగింది. క్లోమము, కిడ్నీ, మూత్రం మరియు కాలేయంలో ఇన్ఫెక్షన్ల్ ఉంది అని చెప్పడం జరిగింది.



9 రోజులు తర్వాత పేషంట్ ఆక్సిజన్ లేకుండా పూర్తిగా కోలుకోవడం జరిగింది. డాక్టర్.విజయ్ పాల్ రెడ్డి పేషంట్ ని కుటుంబానికి పూర్తి ఆరోగ్యంతో డిశ్చార్జ్ చేయడం జరిగింది. దీనికి పేషంట్ కుటుంబసభ్యులు వైద్యం అందించిన డాక్టర్.యం.విజయ్ పాల్ రెడ్డి కి మరియు ఆయన వైద్య బృందంకి (వంశీ హాస్పిటల్ యాజమాన్యం మరియు వంశీ హాస్పిటల్ లో పనిచేస-్తున్న నర్సింగ్ స్టాఫ్) కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు విద్యార్థుల ఫీజు పోరు బాటుకు

## స్వచ్ఛందంగా కలెక్టరేట్ కదలిరండి

కూడేరు, ఫిబ్రవరి 4 (అనంతప్రభ)

కూడేరు మండలం మండల కేంద్రంలోని ఎంపీపీ ఛాంబర్ నందు వైయస్సార్ సిపి నాయకులు విద్యార్థుల ఫీజు పోరుబాటపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఫీజు పోరు బాటపై అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయం నుండి సప్తగిరి సర్కల్ మీదుగా కలెక్టరేట్ ర్యాలీ ప్రారంభమవుతుందని విద్యార్థులు మండల ప్రజలు స్వచ్ఛందంగా అందరూ కలెక్టరేట్ చేరుకొని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందివ్వనన్నట్లు ఎంపీపీ నారాయణరెడ్డి తెలియజేశారు. విద్యార్థుల ఫీజులు బకాయలు చెల్లించుకోవడంతో రాష్ట్రంలోని విద్యార్థుల చదువులు అగమ్య గోచరంగా మారాయని ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చలగాటమాడుతుందని విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, విద్యా దీవెన బకాయిలను విడుదల చేయకుండా విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని తక్షణమే విద్యార్థుల విద్యా దీవెన, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవడంపై బుధవారం రోజున కలెక్టరేట్ కు



వినతి పత్రాన్ని సమర్పించడానికి తలపెట్టిన ఫీజు పోరబాటుకు విద్యార్థుల తల్లిదండ్రులు వైఎస్ఆర్సిపి నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఫీజు ఫోర్ బాటు మద్దతు తెలిపాలని ఎంపీపీ నారాయణ రెడ్డి అన్నారు







# కోడిగుడ్డు జుట్టుకు రాసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు

గుడ్డు సులభంగా పొందగలిగే ఆహారం ఇది మీ జుట్టు సమస్యను అధిగమించడానికి మంచి పరిష్కారం. జుట్టుకు కోడిగుడ్డు రాసుకోవడం వల్ల జుట్టు రాలిపోకుండా నిరోధించడమే కాకుండా మీ జుట్టుకి కావసిన అనేక పోషక విలువలు అందిస్తుంది. ముఖ్యంగా పోషకాలు, బయోటిన్ మరియు బి-కాంప్లెక్స్ విటమిన్లు కోడి గుడ్డు లో లభిస్తాయి ఇవి మీ జుట్టును మూలాల నుండి బలోపేతం చేసి కొత్త జుట్టును పరగడానికి సహాయపడుతుంది మరుయు జుట్టును ఒత్తుగా చేస్తుంది.

కోడిగుడ్డు జుట్టుకు రాసుకోవడం వలన కలిగే ప్రయోజనాలు

కొన్నిసార్లు జుట్టు మధ్యలో విరిగిపోతుంది తెగిపోతూ ఉంటుంది. ఈ కారణంగా జుట్టు పెరగడం ఆగిపోతుంది. ఈ పరిస్థితిలో కోడి గుడ్డు లో ఉండే పచ్చసొన జుట్టుని దృఢంగా చేయడానికి సమ-ర్థవంతంగా పనిచేస్తుంది ఎందుకంటే గుడ్డు పచ్చసొనలో ఉన్న లుటిన్ జుట్టును దృడంగా చేసి జుట్టు తెగిపోకుండా కాపాడుతుంది.

జుట్టు ప్రకసవంతగా చెస్తుంది

జుట్టు పెద్దదిగా దట్టంగా మరియు బలంగా ఉంటే సరిపోదు జుట్టు ఒత్తుగా దృఢంగా ఉండటంతోపాటు జుట్టు తేమగా ప్రకాశవంతంగా కలిగి ఉండటం కూడా అవసరం. జుట్టులో మెరిసే కారణంగా జుట్టు ఆకర్షణగా అందంగా కనిపిస్తుంది. దీని కోసం మీరు తరచూ బ్యూటీ పార్లర్ లేదా సెలూన్‌కి వెళ్లి వివిధ ఉత్పత్తులకు డబ్బు ఖర్చు చేస్తారు కానీ దాని ప్రభావం కొన్ని రోజులు మాత్రమే ఉంటుంది. అదే సమయంలో జుట్టుకి రసాయనాలు వాడడం ద్వారా జుట్టు సహజ ప్రకాశాన్ని కోల్పోతుంది. ఈ సందర్భంలో జుట్టుకి కోడిగుడ్డు రాసుకోవడం వల్ల ఈ సమస్యను సహజంగానే చాలావరకు పరిష్కరించుకోవచ్చు. కోడి గుడ్డు తెల్ల సోనలో ఉండే ప్రోటీన్ మీ జుట్టును పోషించి ఆరోగ్యకరమైన షైన్‌ని ఇస్తుంది.

జుట్టు రాలడాన్ని నివారిస్తుంది

జుట్టుకు 70 శాతం ప్రోటీన్ అవసరమని . ఈ సందర్భంలో గుడ్లలోని ప్రోటీన్ మీ జుట్టుకు జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తుంది. ఇది మీ జుట్టు నిర్మాణంలో దెబ్బతిన్న కెరాటిన్ నయం చేసి జుట్టు రాలడాన్ని నివారిస్తుంది

గుడ్డు తెల సోన



కోడి గుడ్డు లో ఉన్న తెల్ల సోనలో ప్రోటీన్ పుష్కలంగా ఉంటుంది. ఇందులో నియాసిన్, రిబోఫ్లేవిన్, మెగ్నీషియం, పొటాషియం మరియు సోడియం వంటి ఖనిజాలు ఉంటాయి ఇవి జుట్టు పెరగడానికి సహాయపడతాయి. జిడ్డుగల జుట్టు ఉన్నవారు కోడి గుడ్డు లో ఉన్న తెల్లసొన మాత్రమే వాడాలి ఎందుకంటే ఇది మీ జుట్టు చర్మంపై ఉండే జిడ్డు ఉత్పత్తిని ని య ం ౦ ( తి ం చ డా ని కి సహాయపడుతుంది.

గుడ్డు-పచ్చసొన

గుడ్డు పచ్చసొన కూడా ప్రోటీన్ అధికంగా ఉంటుంది (తెలుపు కంటే తక్కువ). బి-కాంప్లెక్స్ విటమిన్లు మరియు ఫోలిక్ ఆమ్లం యొక్క గొప్ప మూలం. గుడ్డు పచ్చసొనలో ఉన్న కొవ్వు జుట్టును బాగా కండిషన్ చేస్తుంది. పొడి మరియు ఎక్కువ తేమ లేని జుట్టు ఉన్నవారు కోడిగుడ్డు పచ్చసొన వాడాలి.

మొత్తం గుడ్డు

పచ్చసొన మరియు తెల్లసొనలో రెండూ ప్రోటీన్ యొక్క మంచి మూలం అయినప్పటికీ, గుడ్డు తెలుపు మరింత పోషకమైనది. మీరు మొత్తం గుడ్లను ఉపయోగిస్తే, మీరు పచ్చసొన మరియు గుడ్డు యొక్క రెండింటి ప్రయోజనాన్ని పొందుతారు. సాధారణ మరియు మిశ్రమ జుట్టు ఉన్న మహిళలకు మొత్తం గుడ్ల వాడితే మంచిది.

# త్రిఫల చూర్ణం తీసుకుంటే అందం, ఆరోగ్యం- దాన్ని ఎలా తీసుకోవాలంటే?

అజీర్తి సమస్యలు వేధిస్తున్నాయా? రాత్రి నిద్ర తర్వాత జుట్టు రాలిపోవడం జరుగుతుందా? మొహం మీద ఎప్పుడు మొటిమలు వస్తూ ఇబ్బంది పెడుతున్నాయా? కావిటీస్ తో బాధపడుతున్నారా? అధిక బరువు కూడా వేధిస్తుందా? ఈ సమస్యలన్నింటికి ఒక్కటే పరిష్కారం. అదే ఆయుర్వేదంలోని త్రిఫల చూర్ణం. ఎన్నో ప్రయోజనాలు కలిగిన గొప్ప మూలికల పదార్థం. జీర్ణకోశ సమస్యల దగ్గర నుంచి దంతాలు పుచ్చిపోకుండా కాపాడే వరకు ఇది అన్ని విధాలుగా ఉపయోగపడుతుంది. వ్యాధులని తగ్గించి దీర్ఘాయువుని పెంచేందుకు దీన్ని తీసుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు.

## త్రిఫల అంటే ఏంటి?

అమలాకి, బిభితాకి, హరితకి అనే మూడు ఆయుర్వేద మూలికల పొడి ఈ త్రిఫల చూర్ణం. ఆయుర్వేదం ప్రకారం వాటా, పిత, కఫ దోషాలని ఇది సమతుల్యం చేస్తుంది. శక్తివంతంగా అనారోగ్యాలు లేకుండా చురుకైన జీవితాన్ని గడిపేందుకు త్రిఫల చూర్ణం సహాయపడుతుంది. అమలాకి అంటే ఉసిరి. కాలేయ పనితీరుని నియంత్రిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది. బిభితాకి కఫ దోషాన్ని సమతుల్యం చేస్తుంది. పెద్ద పేగుని శుభ్రపరుస్తుంది. శ్వాసకోశ వ్యవస్థని కాపాడుతుంది. హరితకిలో యాంటీ మైక్రోబయల్ లక్షణాలు ఉన్నాయి. జీర్ణవ్యవస్థని మెరుగుపరచడానికి సహాయపడతాయి.

## ఎలా తీసుకోవాలి?

త్రిఫల పొడి, క్యాప్స్యూల్, ద్రవ రూపంలో లభిస్తుంది. ఏది ఎంచుకున్నా మంచిదే. మౌత్ వాష్, చర్మ సంరక్షణ లేదా జుట్టు సంరక్షణ కోసం ఉపయోగించాలని అనుకుంటే దాన్ని పొడి రూపంలో తీసుకోవాలి. రుచి నచ్చకపోతే క్యాప్సూల్స్ గా తీసుకోవచ్చు. దీని వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు..

వ్యర్థాలని తొలగిస్తుంది: పేగుల్లోని విష వ్యర్థాలని తొలగించడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియని మెరుగుపరుస్తుంది. రోజంతా శక్తి పుష్కలంగా ఉంటుంది. పెద్ద పేగు శుభ్రపడటం వల్ల అధిక బరువు తగ్గించేందుకు సహాయపడుతుంది.



గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది: త్రిఫల చూర్ణం తీసుకోవడం వల్ల శరీరంలోని హానికరమైన చెడు కొలెస్ట్రాల్ స్థాయిలని తగ్గిస్తుంది. ధమనుల్లో ఫలకం ఏర్పడకుండా అడ్డుకుంటుంది. అధిక రక్తపోటుని తగ్గించి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఊబకాయం, మధుమేహం వల్ల కలిగే గుండె సమస్యల నుంచి రక్షిస్తుంది.

కంటికి మేలు: కంటి శుక్లం, దృష్టి లోపం, గ్లకోమా వంటి వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. త్రిఫల చూర్ణాన్ని రోజూ తీసుకోవడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది.

రోగనిరోధక శక్తిని పెంచుతుంది: యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి, టానిన్లు, ఫినాల్స్, పాలీఫెనాల్స్, ఫైటో కెమికల్స్ తో పాటు ఇతర పోషకాలు అధికంగా ఉన్నాయి. యాంటీ ఇన్ఫమేటరీ గుణాలు ఉండటం వల్ల జలుబు, దగ్గు, సాధారణ ఇన్ఫెక్షన్లు, అలర్జీలని నయం చేసేందుకు సహాయపడుతుంది. తెల్ల రక్తకణాల స్థాయిని పెంచుతుంది.

ఐబీఎస్ కి చికిత్స: ఇరిటేటబుల్ బవెల్ సిండ్రోమ్(ఐబీఎస్) చికిత్సకి కొన్ని సందర్భాల్లో ఉపయోగపడుతుంది. మలబద్ధకం సమస్య ఉంటే దీన్ని తీసుకోవచ్చు. ఒకవేళ అతి-సారం ఇబ్బంది పెడుతుంటే మాత్రం ఈ చూర్ణం తీసుకోకపోవడమే ఉత్తమం.

దంత సమస్యకి నివారిణి: యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫమేటరీ గుణాలు కలిగిన త్రిఫల చూర్ణం తీసుకోవడం వల్ల దంతాలు పుచ్చిపోకుండా కాపాడుతుంది. చిగురు వాపుని తగ్గిస్తుంది. దీని మౌత్ వాష్ గా తీసుకుంటే నోటి ఇన్ఫెక్షన్స్ ని నివారిస్తుంది.

జుట్టు పెంచుతుంది: జుట్టు ఆరోగ్యానికి ఇది చాలా చక్కగా ఉపయోగపడుతుంది. ఈ చూర్ణాన్ని కొబ్బరి నూనెతో కలిపి తలకు, జుట్టుకి బాగా పట్టించాలి. ఒక గంట తర్వాత తేలికపాటి షాంపుతో శుభ్రం చేసుకోవాలి. వారానికి రెండు సార్లు ఈ రెమిడీని ప్రయత్నిస్తే మీరు మంచి ఫలితాలు చూస్తారు.

# మొఘల్ చక్రవర్తులకు ఎండు అల్లం అంటే ఎందుకంత ప్రేమ?



ఎండు అల్లాన్ని మొఘల్ చక్రవర్తులు సౌంత్ లేదా సోంత్ అని పిలుస్తారు. ఇప్పటికీ చాలా రాష్ట్రాల్లోని ప్రజలు దీన్ని అలానే పిలుస్తారు. భారతీయ సుగంధ ద్రవ్యాల్లో ఇది కూడా ఒకటి. మొఘలులకు ఎండు అల్లం అంటే ఎంతో ఇష్టం. వండిన ప్రతి వంటకంలోనూ దీన్ని వేసి వండాల్సిందే. ఇది చైనాలో పుట్టిందని చెబుతారు, కానీ కొంతమంది దీని పుట్టిల్లు భారత దేశమే అంటారు. ఎండు అల్లం వాడడం అనేది ఐదు వేల సంవత్సరాల నుంచి ప్రారంభమైందని చరిత్రకారులు చెబుతారు. క్రీస్తుపూర్వం ఏడు - ఎనిమిది శతాబ్దాలలో రచించిన ఆయుర్వేద గ్రంథం 'చరక సంహితం'లో 'హరిద్వర్గ' అధ్యాయంలో ఈ సోంత్ ప్రస్తావన ఉంది. చైనా నుండి భారతదేశానికి వచ్చిన బౌద్ధ సన్యాసి షాహియాన్ తన పుస్తకంలో కూడా అల్లం గురించి వివరిస్తూ చైనా, భారత దేశంలో దాని సాగు గురించి రచించాడు. ఈ రెండు దేశాల వల్లే అల్లం ప్రపంచ దేశాలన్నింటికీ వ్యాప్తి చెందింది. ఇప్పుడు భారతదేశం అల్లం ఉత్పత్తిలో అగ్రగామిగా ఉంది. అమెరికా, సౌదీ అరేబియా వంటి దేశాలకు మన దేశం నుంచే ఎగుమతి అవుతోంది అల్లం.మొఘల్ చక్రవర్తులు మన దేశాన్ని పరిపాలించిన కాలంలో అక్బర్ చక్రవర్తి ఆగ్రాలో అల్లాన్ని అధికంగా పండించేలా చేశారు. అలాగే అక్కడి నుంచి లాహోర్‌కు కూడా రవాణా చేసేవారు. ఎండు అల్లానికి పెద్ద మార్కెట్ అప్పట్లో లాహోర్లో ఉండేదని చెబుతారు.

## ఆయుర్వేదంలో ముఖ్య పాత్ర




ఆయుర్వేదంలో పొడి అల్లానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. దీన్ని చాలా ఔషధాలలో ఉపయోగిస్తారు. పొడి రూపంలో, కషాయం రూపంలో, మాత్రల రూపంలో, లేహ్యం రూపంలో కొన్ని సంవత్సరాలుగా ఆయుర్వేదంలో దీన్ని ఉపయోగిస్తున్నారు. ఆయుర్వేద గ్రంథం చెబుతున్న ప్రకారం ఎండు అల్లం పొడి గుండెకు మేలు చేస్తుంది. రక్తస్రావాన్ని నివారిస్తుంది. క్యాన్సర్ నిరోధకంగా కూడా పనిచేస్తుంది. ఆహారంపై ఆసక్తి కలిగేలా చేస్తుంది. అందుకే ఎండు అల్లాన్ని రోజూ ఉపయోగించమని సూచిస్తుంది ఆయుర్వేదం.

## ఎండు అల్లంతో ఇంటి చిట్కాలు



1. కడుపులో మంటగా ఉన్నప్పుడు అల్లం పొడిని కాస్త గోరువెచ్చని నీటిలో కలుపుకుని తాగితే వెంటనే ఆ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది.
2. గొంతు నొప్పి లేదా తలనొప్పి చికిత్స కోసం కూడా దీన్ని ఉపయోగించవచ్చు. ఎండు అల్లం పొడిని పేస్టులా తయారు చేసి తల పైన అప్లై చేసుకున్నా, గొంతు పైన అప్లై చేసుకున్నా నొప్పి తగ్గుతుంది.
3. జలుబు నుండి వెంటనే ఉపశమనం కలగాలంటే ఎండు అల్లం పొడిలో కాస్త బెల్లం కలిపి భోజనం చేశాక తినాలి.
4. బరువు తగ్గాలనుకునే వారికి కూడా పొడి అల్లం చాలా మేలు చేస్తుంది. దీనిలో థర్మోజనిక్ ఏజెంట్లు అంటే వేడిని పెంచే పదార్థాలు ఉంటాయి. ఈ అల్లం పొడి శరీరంలోని కొవ్వుని కాల్చి బరువు తగ్గడానికి సాయం పడుతుంది.